# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 75 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 13 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఎగ్జిట్ పోల్ ఫలితాలతో బిజెపిలో హుషారు

**సంబరాలు చేసుకునేందుకు సిద్ధం అవుతున్న కాషాయపార్టీ**

**501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు సమాచారం**

**న్యూఢిల్లీ, నవంబర్ 12 (నమస్తే ఉదయం)**

హోరాహోరిగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ నెల 14న విడుదల కానున్నాయి. చాలావరకు ఎగ్జిట్స్ పోల్స్ ఎన్డీయే కూటమికే పట్టం కట్టాయి. దీంతో భాజపా శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఫలితాల రోజు భారీఎత్తున వేడుకలు చేసుకునేందుకుగానూ ఇప్పటినుంచే సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాషాయ పార్టీ రాష్ట్ర రాజధాని పట్నాలో 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు సమాచారం. ఫలితాల రోజు మేమంతా హోలీ, దసరా, దీపావళి, ఈద్ పండగలు చేసుకుంటాం. ఎందుకంటే.. ఓటర్లు ఎన్డీయే కూటమి అభివృద్ధికి జైకొట్టారని ఓ భాజపా నేత తెలిపారు.

# వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం



**రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్**

**రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు**


**రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష**

**హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే ఉదయం)**

వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా పాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్, యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు.

## 200 ఐఈడీ బాంబులతో

# దేశవ్యాప్తంగా పేలుళ్లు?



# ఉగ్రవాదుల కుట్ర!

**ఢిల్లీ ఎర్రకోట పేలుడు కేసులో సంచలన విషయాలు**

**26/11 తరహాలో భారీ దాడులకు ఉగ్రవాదుల కుట్ర**

**200 శక్తిమంతమైన ఐఈడీ బాంబులు సిద్ధం చేసేందుకు ప్లాన్**

**కుట్ర వెనుక పాక్ ఉగ్రసంస్థ జైషే మహ్మద్ హస్తం**

**న్యూఢిల్లీ, నవంబర్ 12 (నమస్తే ఉదయం)**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటన దర్యాప్తులో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇది కేవలం ఒక్క చోటుకే పరిమితమైన దాడి కాదని, 26/11 ముంబయి తరహాలో దేశవ్యాప్తంగా వరుస పేలుళ్లతో విధ్వంసం సృష్టించేందుకు ఉగ్రవాదులు భారీ కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీ (ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్) బాంబులను సిద్ధం చేసే పనిలో ఉగ్రవాదులు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఉగ్రవాదుల టార్గెట్ లిస్టులో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయి. వీటితో పాటు దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, రద్దీగా ఉండే షాపింగ్ మాల్స్‌లోనూ విధ్వంసం సృష్టించాలని పథకం రచించారు. జనవరి నుంచే ఈ కుట్రకు ప్రణాళికలు జరుగుతున్నట్లు విచారణలో వెల్లడైంది.

ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ హస్తం ఉందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దాడుల కోసం పనిచేస్తున్న 'వైద్యుల టెర్రర్ మాడ్యూల్' గుట్టును అధికారులు రట్టు చేస్తున్నారు. ఇటీవలే జమ్మూకశ్మీర్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్‌లలో కేంద్ర ఏజెన్సీలు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం ఈ కుట్ర తీవ్రతకు అద్దం పడుతోంది.

## ఢిల్లీ పేలుడు ఘటన.. ప్రధాని మోదీ నేతృత్వంలో కేబినెట్ ఉన్నతస్థాయి సమావేశం

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. ఈ ఉగ్ర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించిన కేంద్ర కేబినెట్, పేలుడు ఘటనను ఖండించింది. ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. సమీక్ష సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ. 25,060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికి ఈ మిషన్‌ను తీసుకువచ్చారు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.



# తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా

**జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత భేటీ**

**మరోసారి వాయిదా పడిన తెలంగాణ కేబినెట్ సమావేశం**

**ఈరోజు జరగాల్సిన భేటీ ఈ నెల 15వ తేదీకి మార్పు**

**రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరగనున్న సమావేశం**

**హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈరోజు జరగాల్సి ఉన్న ఈ భేటీని ఈ నెల 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రానుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు. వాస్తవానికి ఈ కేబినెట్ సమావేశం తొలుత నవంబర్ 7వ తేదీన జరగాల్సి ఉండగా, దానిని 12వ తేదీకి మార్చారు. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా వేసి 15వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన మరుసటి రోజే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భేటీ తేదీని మార్చినట్లు సమాచారం.

# శంషాబాద్ విమానాశ్రయంలో తనిఖీలు

**3 కోట్ల ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టివేత**

**హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే ఉదయం)**



శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టుబడటం కలకలం రేపింది. అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద సుమారు రూ.3 కోట్ల విలువైన వస్తువులను సెంట్రల్ ఇండిస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉండే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, పెద్ద సంఖ్యలో డ్రోన్లు, ఎలక్ట్రానిక్ స్మార్ట్ వాచ్‌లు, ఖరీదైన ఐఫోన్లు బయటపడ్డాయి. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులను సూర్య ప్రకాశ్, మహమ్మద్ జాంగిర్‌గా గుర్తించారు. ఇంత పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను ఎలాంటి పత్రాలు లేకుండా ఎందుకు తరలిస్తున్నారనే కోణంలో విమానాశ్రయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వస్తువులను ఎక్కడికి తరలించడానికి ప్రయత్నించారు దీని వెనుక ఎవరైనా ఉన్నారా ? అనే వివరాలను రాబట్టే పనిలో అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# ఎగ్జిట్ పోల్స్‌పై విశ్వాసం లేదు

**బీహార్‌లో మాకే అధికారం ఖాయం**

**మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్**

**పాట్నా, నవంబర్ 12 (నమస్తే ఉదయం)**



బీహార్‌లో తమ కూటమిదే అధికారమని, ఎగ్జిట్ పోల్స్‌ను తాము నమ్మడం లేదని మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్ స్పష్టం చేశారు. మంగళవారంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. మంగళవారం సాయంత్రానికే ఎన్‌డిఎ కూటమి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తేజస్వియాదవ్ తోసిపుచ్చారు. తాను భ్రమల్లోనూ, అపార్థంలోనూ జీవించడం లేదని అన్నారు. ఎగ్జిట్ ఫలితాలపై బుధవారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నిన్న సాయంత్రం 6-7 అయినా ఓటు వేసేందుకు ప్రజలు క్యూల్లో నిలబడ్డారు. ఓటింగ్ ఇంకా జరుగుతుండగానే.. ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. మేము తప్పుడు ఆశావాదంలోనూ, అపార్థంలోనూ జీవించడం లేదు అని అన్నారు. ఈ సర్వేలు కేవలం మానసికంగా దెబ్బతీయడానికి, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి బయటకొచ్చాయి. ఈ సర్వేలను చూపిస్తున్న వారిలో ఎవరినైనా ఈ సర్వేలను ఏ నమూనా ప్రకారం చేశారని అడిగితే వారు చెప్పలేరు. ఎందుకంటే ఇలాంటి సర్వేలు చేసినా అవి ఇంకా బయటకు వెల్లడవ్వలేదు అని తేజస్వియాదవ్ విలేకరులతో అన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మహాగట్బంధన్ ప్రజాభిప్రాయం సేకరించింది. మాకు సానుకూలంగా ఉంది. ఈ ఎన్నికల్లో 1995 ఫలితాల కంటే మెరుగ్గానే ఉండొచ్చు. బీహార్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఎన్‌డిఎకి వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేశారు. మహాగట్బంధన్‌నే గెలుస్తుంది. నవంబర్ 14న ఫలితాలు వస్తాయి. నవంబర్ 18న సిఎం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని నేను గతంలోనే చెప్పాను అని తేజస్వి పునరుద్ఘాటించారు.

# ఢిల్లీ పేలుళ్లతో హై అలర్ట్



### అప్రమత్తమైన సైబరాబాద్ సిపి

### సున్నిత ప్రాంతాలపై నిఘా ఉంచాలని అవినాష్ మొహంతి ఆదేశాలు

### బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ముందస్తు విస్తృత తనిఖీలు

బాలానగర్, నవంబర్ 12 (నమస్తే ఉదయం) రాజధాని ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట (రెడ్ ఫోర్ట్) సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన కారుబాంబు పేలుడు ఘటన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రిత్వశాఖ అప్రమత్తమైంది. పలు రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా పలు నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. అప్రమత్తమైన సైబరాబాద్ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు సీపీ అవినాష్ మొహంతి ఐపీఎస్, ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ల పరిధిలో ముందస్తు తనిఖీలు ముమ్మరం చేశారు. సిపి సూచనల మేరకు రద్దీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం, నాకా బందీ చేపట్టడంతోపాటు, సున్నిత ప్రాంతాలపై నిఘా ఉంచాలని అవినాష్ మొహంతి ఆదేశించారు. ఈ భద్రతా చర్యల్లో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో బుధవారం ప్రత్యేక సోదలు నిర్వహించారు. బొంబ్ డిటెక్షన్ స్కడ్ (బాంబు డిటెక్షన్ స్క్వాడ్) ఇంటెలిజెన్స్ విభాగం అధికారుల సహాయంతో జరిపిన ఈ తనిఖీల్లో జనసంచారం అధికంగా ఉండే ప్రధాన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాలానగర్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యంగా జనసంచారం ఎక్కువ ఉండే ప్రాంతాలలో గంటల తరబడి తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఐడిపిఎల్ డిమార్ట్, విమల థియేటర్, రాజు కాలనీలోని దుర్గమాత దేవాలయం, సాయి నగర్‌లోని సాయి నాగేంద్రాలయం, శివాలయం, నర్సాపూర్ చౌరస్తా బస్టాప్ ప్రాంతాల్లో అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, వాహనాలను బాంబ్ డిటెక్షన్ స్కడ్ నిపుణులు జాగ్రత్తగా పరిశీలించారు. రాబోయే రోజుల్లో కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిఘా కొనసాగుతుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే తక్షణమే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# సబ్ సెంటర్ ఆశలు నెల మొత్తం పని చేసిన పారితోషకం ఇవ్వని పై అధికారులు

### తీవ్రంగా కండించిన సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

బాలానగర్, నవంబర్ 12 (నమస్తే ఉదయం) బాలానగర్ పి హెచ్ సి పరిధిలోని వివి నగర్ (హైదర్ నగర్) సబ్ సెంటర్ లో పనిచేస్తున్న ఆశలకు ఏడు మందికి కావాలనే పారితోషాకాలు వెయ్యకుండా జీరో బిల్లు వేసి ఏడు మంది ఆశాల కడుపు కొట్టిన అధికారులపై సిఐటియు బాలానగర్ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. పనికి తగ్గ పారితోషకం మంటూనే ఆశలకు పని తగ్గ వేతనం వెయ్యకుండా చేసిన పని ని కూడా చేర్చకుండా కక్ష కట్టి ఆశలకు పారితోషకం ఇవ్వకుండా చేశారు. ఇమ్యూనిటీ, ఆశ డేలకు హాజరు అయినా సర్వే లు చేసిన ఎన్సిసి లు ఒక్కటి, రొండు, మూడు చేసిన జీతం వెయ్యం అని ఆశలను వేదిస్తున్న అధికారులు దీని పై ఉన్నత అధికారులు స్పందించి పారితోషకాలు వేయకుండా అడ్డుకున్న వారిపైన చర్యలు తీసుకోవాలని ఆశాల పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుంది. ఆశాలకు



ఒకపక్క అధికారుల వేధింపులు, మరోపక్క ఈ నెల జీతం రాలేదని కుటుంబం నుంచి గొడవలు తీవ్ర మనవేదనలో ఆశాలు ఆశాలకు జాబ్ సీట్లో లేని పనులు మేము చేయమని మాట్లాడడంతో ఇలా పారితోషకాలు వేయకుండా ఆశాలను వేధిస్తున్నారని ఇలాంటి పునరావతమైతే బాలానగర్ పిహెచ్సి ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు .





వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి.. వైద్య పరీక్షలు చేయించుకుంటున్న జర్నలిస్టులు

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి

### డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి

బుద్వేల్, నవంబరు 12 (నమస్తే ఉదయం) : ఉద్యోగులు తమ ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డి అన్నారు. విజయ డయాగ్నిస్టిక్స్ సహకారంతో బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయం సిబ్బం దికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, కొలస్ట్రాల్, ఎముకలకు సంబందించి పరీక్షలు చేయించారు. కంటి పరీక్షలను నిర్వహించారు. అధికారులతో పాటు ఉద్యోగులందరు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రతి ఉద్యోగి అరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు ఉదయం వ్యాయమం చేయాలన్నారు. ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉద్యోగులు, సిబ్బంది అందరు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచన తో విజయ డయాగ్నిస్టిక్, వాసన్ ఐ కేర్ సెంటర్ ల సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమ లో ఈఈ డి నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిఐటియు

### జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(నమస్తే ఉదయం) తెలంగాణ యునైటెడ్ హెల్త్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయు అనుబంధం)నాలుగ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహా, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. బీచుపల్లి పిలుపునిచ్చారు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఈనెల 18న వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.మహాసభలలో వైద్య, ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై గత మూడు సంవత్సరాలలో చేసిన పోరాటాలు చర్చించుకుని, భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేసుకుంటామని అన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అవుట్సోర్సింగ్ ఏజెన్సీలు ప్రతినెల సక్రమంగా జీతాలు,పియఫ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికీ 104 ఉద్యోగులకు ఏడు నెలలు, స్టాఫ్ నర్స్ లకు నాలుగు నెలలు నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని విమర్శించారు.ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులు భర్తీ చేయకపోవడంతో అదనపు పనిభారాలతో ఉద్యోగులు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని విమర్శించారు. నర్సింగ్ ఆఫీసర్ కు 010 ద్వారా ట్రెజరీ నుండే జీతాలు ఇవ్వాలని, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలలో ఉద్యోగ కార్మిక సమస్యలపై సమగ్ర చర్చ జరిపి భవిష్యత్తు పోరాటాలు రూపొందిస్తామని అన్నారు.రాష్ట్ర మహాసభలకు జిల్లాలోని వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణికంఠ,శివ,హరి, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులకు అడ్డేదీ..?

### రెచ్చిపోతున్న ఇసుక మాఫియా... పట్టించుకోని మైనింగ్ శాఖ



గద్వాల జిల్లా ప్రతినిధి , నవంబర్12(నమస్తే ఉదయం)అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తవ్వేస్తూ ముఖ్యంగా ర్యాలంపాడు రిజర్వాయర్, కింద ఉన్న చెరువులను ఇష్టానుసారం గుల్ల చేస్తూ ట్రాక్టర్లలో విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తున్నారు.దీన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ర్యాలంపాడు రిజర్వాయర్ కింద ఉన్న ఆలూరు పాత గ్రామంలో నిత్యం రాత్రి సమయంలో దళారులు పెద్ద ఎత్తున ఇసుక దందా నిర్వహిస్తున్నారు. కూలీలను పెట్టి ఇసుకను తవ్వేస్తున్నారు. రిజర్వాయర్ లోని ముంపుకు గురైన భూమిలో తవ్వకాలు జరుపుతూ ఇసుక డంప్ లను ఏర్పాటు చేసుకొని ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. అధిక ధరలకు ఇసుకను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతలా దోపిడీ జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# హైదరాబాద్‌లో పోలీసుల తనిఖీలు

### రద్దీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే ఉదయం)**

దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు పేలుడు ఘటనతో దేశవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. బుధవారం దేశంలోని ఐదు ప్రధాన నగరాల్లోని ఎయిర్ పోర్టులను పేల్చి వేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. ఆ జాబితాలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ సైతం ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. అందులో భాగంగా బస్ స్టాప్‌లు, దేవాలయాలు, షాపింగ్ మాల్స్‌లో తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇక బాలా నగర్ పీఎస్ పరిధిలోని పలు షాపింగ్ మాల్స్, టెంపుల్స్, బస్ స్టాప్‌లలోనూ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అలాగే పబ్లిక్ ప్లేసెస్ వద్ద బాంబ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రద్దీ వేళ.. ఈ సోదాల కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌లు పేల్చేస్తామంటూ ఇండిగో ఎయిర్ లైన్స్ కార్యాలయానికి ఈ మెయిల్ అందింది. ఈ ఎయిర్ లైన్స్ అధికారులు వెంటనే ఎయిర్ పోర్ట్ ఉన్నతాధికారులతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఐదు ఎయిర్‌పోర్ట్‌ల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టాయి.

# రఘునాథ్ పల్లి ఐకెపి కొనుగోలు కేంద్రంలో గుండెపోటుతో మరణించిన హమాలీ కార్మికుడు



మృతి చెందిన హమాలీ కార్మికుడు ఆగులు

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(నమస్తే ఉదయం): జిల్లా లోని: రఘునాథపల్లి మండల కేంద్రం ఐకెపి కొనుగోలు కేంద్రంలో దినసారి హమాలిగా పనిచేస్తున్న మామిడాల ఆగులు వయస్సు( 45) బుధవారం గుండెపోటుకు గురై మరణించాడు.హామాలి కార్మికుడు మామిడాల ఆగులుకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రంలో గుండెపోటుతో మరణించిన హమాలీ కార్మికుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలి

ప్రభుత్వం స్పందించకుంటే జిల్లా వ్యాప్తంగా ఐకెపి కొనుగోలు కేంద్రాల పనులు బందు పెట్టి ఆందోళనలు చేపడతాం

**హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు**



రఘునాథపల్లి మండల కేంద్రం ఐకెపి కొనుగోలు కేంద్రంలో హమాలి పనిచేస్తుండగా బుధవారం పని ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించిన హామాలి కార్మికుడు మామిడాల ఆగులు కుటుంబానికి ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఆల్ హామాలి వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలలలో హామాలి కార్మికులకు భద్రత కరువైందన్నారు. తీవ్రమైన పని ఒత్తిడి మూలంగానే హామాలి కార్మికుడు మామిడాల ఆగులు మరణించారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఐకెపి నిర్వహణ చూస్తున్న సంబంధిత అధికారులు హమాలి కార్మికుడు మరణిస్తే ఏమి పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయకుంటే జిల్లా వ్యాప్తంగా ఐకెపి హామాలి పనులు బందు పెట్టి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# కిస్మత్పూర్ ఓంనగర్ ఎస్ఎం ఎంక్లేవ్‌లో రెండిళ్లలలో దొంగతనం




సీసీ కెమెరాలో చిక్కిన దొంగ ఫోటో

బుద్వేల్, నవంబరు 12 (నమస్తే ఉదయం) : కిస్మత్పూర్ ఓం నగర్ ఎస్ ఎం ఎంక్లేవ్ లో దొం గలు పడ్డారు. అందరు ఇంట్లో నిద్రిస్తుండగానే లోపలికి ప్రవేశించిన దొంగ 31 తులాల బంగారు అభరణాలను దోచుకొని పారిపోయాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... ఓం నగర్ ఎస్ ఎం ఎంక్లేవ్ లో కిరణ్కుమార్ గౌడ్ కుటుంబం నివాసం ఉంటుంది. అతనితో పాటు భార్య, ఇద్దరు పిల్లలు, వారి తల్లిదండ్రులు ఉంటారు. మంగళవారం రాత్రి అందరు పడుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తి మెయిన్ డోర్ పక్కన ఉండే కిటికి నుంచి డోర్ లోపలి గడియ ఒపెన్ చేశాడు. ఆ తర్వాత లోపలికి ప్రవేశించాడు. కిరణకుమార్ గౌడ్ భార్య, కూతురు నివసిస్తున్న గది లోని బీరువా లో దాచిన 31 తులాల బంగారం దోచుకుని పారిపోయాడు. ఐటీ కంపెనీలో పనిచేసే కిరణ్ కుమార్ గౌడ్ వివాహ శుభకార్యాలు ఉన్నాయని, బ్యాంకు లాకర్ లో ఉన్న బంగారం అం తా తీసుకువచ్చి ఇంట్లో పెట్టాడు. ఉదయం నిద్రలేచిన కిరణ్కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు బీరువా తలుపులు తెరిచి ఉండటం చూసి బిత్తరపోయారు. ఇంట్లో దాచిన 31 తులాల బంగారం కనిపించకుండా పోవడంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

**మరో ఇంట్లో ఏమి దొరకకపోవడంతో తలుపులు పగులగొట్టి వెళ్లిన దొంగ :**

కిరణ్ కుమార్ గౌడ్ ఇంట్లో బంగారం ను దోచుకున్న దొంగ పక్కనే నివాసం ఉంటు ఐటీ జాబ్ చేస్తున్న రెడ్డి విజయ్ ఇంట్లోకి చొరబడ్డాడు. రెడ్డి విజయ్ ఇంటికి తాళం వేసి ఉండటంతో తాళాలు పగులగొట్టిన దొంగ లోపలికి వెళ్లి చూడగా ఆ ఇంట్లో ఏమి దొరకలేదు. దీంతో ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేసి, తలుపులు పగులగొట్టి పారిపోయాడు.

**మరో ఇంట్లోకి ప్రవేశించాలని చూస్తే లైట్ వేసి ఎవరు అని ప్రశ్నించడంతో....**

రెండు ఇళ్లలలో దొంగతనాలకు పాల్పడి పక్కనే ఉన్న మరో ఇంట్లోకి ప్రవేశించాలని చూసిన దొంగ కు చేదు అనుభవం ఎదురైంది. దొంగను చూసిన ఆ ఇంటి యజమాని లైట్ వేసి ఎవరు అని గట్టిగా అరవడంతో దొంగ అక్కడినుంచి పారిపోయాడు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజీ లను పరిశీలిస్తున్నారు. వేలిముద్రలు సేకరించి నిందితుల కోసం గాలిస్తున్నారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన యువ నాయకులు



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(నమస్తే ఉదయం) ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని బుధవారం తాడేపల్లిలో ఆయన నివాసంలో కేటిదొడ్డి మండల అశోక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

# నశించి పోతున్న మానవాళి కోసం విజ్ఞాపన ప్రార్థనలు చేయాలి



అంతర్జాతీయ ప్రసంగికురాలు డాక్టర్ థెరెస్సా పాల్ ను సన్మానిస్తున్న పాస్టరమ్మలు



ప్రార్థనలలో పాల్గొన్న పాస్టరమ్మ లు



సిస్టర్ ఎస్ యేసు మణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సిస్టర్ స్వర్ణ రాజారాం



డాక్టర్ థెరెస్సా పాల్

### డాక్టర్ థెరెస్సా పాల్

బుద్వేల్, నవంబరు 12 (నమస్తే ఉదయం) : నశించిపోతున్న మానవాళి కోసం క్రైస్తవ సంఘాలలో విజ్ఞాపన ప్రార్థనలు జరగాలని అంతర్జాతీయ టీవీ ప్రసంగికురాలు, జాతీయ స్త్రీల ఉద్యమం వ్యవస్థాపకురాలు డాక్టర్ థెరెస్సా పాల్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ క్రీస్తు గుట్ట లో గల కోనేటి ప్రార్థన మందిరం లో ఆ సంఘం పాస్టరమ్మ రెవరెండ్ ఎస్ యేసు మణి ఆద్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ పాస్టమ్మల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య ప్రసంగికురాలుగా అంతర్జాతీయ టీవీ వర్తమానికులు, జాతీయ మహిళ ప్రార్థనా ఉద్యమం వ్యవస్థాపకురాలు డాక్టర్ థెరెస్సా పాల్ బైబిల్ సందేశాలను అందజేశారు. బైబిల్ లో వ్రాయబడినట్లు ఎస్తేరు , రూతు వలె స్త్రీలు జ్ఞానం కలిగి నడుచుకోవాల న్నారు. యెహోవా కొరకు ఎదురు చూసే వారిగా ఉండాలని గుర్తు చేశారు. దేవుని మార్గంలో నడుచుకునే వారికి ఆయన అన్ని సమకూర్చి పెడతారన్నారు. దేవుడు తనతో మాట్లాడిన నేపద్యంలో అనేక క్రైస్తవ ఆధ్యాత్మిక పుస్తకాలను రాయడం జరిగిందన్నారు.

**కేక్ కట్ చేసిన రెవరెండ్ ఎస్ యేసు మణి :**

కోనేటి ప్రార్థన మందిరం పాస్టర మ్మ రెవరెండ్ ఎస్ యేసు మణి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. పాస్టరమ్మలందరూ సిస్టర్ ఎస్ యేసు మణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలి





## అలంపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు న్యాయవాదుల పాదయాత్ర

### పాదయాత్రలో పాల్గొన్నఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట నవంబర్ 12 (నమస్తే ఉదయం )తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం లాయర్లకు పరిరక్షణ చట్టం అమలు చేయాలని అలంపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదో తేదీ నా అలంపూర్ జోగులాంబ దేవాలయం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం కొత్తకోట మున్సిపల్ కేంద్రానికి నాలుగో రోజు పాదయాత్ర పట్టణానికి చేరుకుంది,ఈ పాదయాత్రలో, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి, ఉమ్మడి జిల్లాలోని న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాయర్లు మాట్లాడుతూ,గత పదిసంవత్సరాల నుండి తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులు జరుగుతున్నాయని, పరిరక్షణ చట్టం అమలు చేయాలని చెప్పారు. ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించుకున్న చట్టం అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రక్షణ చట్టం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మాపోరాటానికి ప్రజలు, అన్ని వర్గాల నాయకులు మద్దతు తెలపాలని కోరారు.

**ఎమ్మెల్యే జిఎంఆర్**

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వానికి చెందిన పార్టీ నాయకులే న్యాయవాదులపై దాడులు చేశారని, వారిని కాపాడుకోవడానికే గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బిల్లు ప్రవేశ పెట్టలేదని ఎమ్మెల్యే అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వంలో డ్రాఫ్ టు బిల్లు పెట్టడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో వారం పది రోజుల్లో న్యాయవాదులను సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ కూడా ఇస్తున్నానని వాగ్దానం చేశారు.ఈ పాదయాత్ర ఇంతటితో ముగించాలని న్యాయవాదులను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, సెక్రటరీ నరసింహులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, లాయర్ మోహన్ కుమార్, రాములు యాదవ్, వెంకట్ రమణ, శ్రీధర్ రెడ్డి,మధు, రవికుమార్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం వరం

### దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, నవంబర్12 (నమస్తే ఉదయం) పేదింటి ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందినా 103మంది లబ్ధి దారులకు కల్యాణ లక్ష్మీ,షాది ముభారఖ్, చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పేద ప్రజలకు అండ గా ఉంటూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటినుండి ఫ్రీ బస్,ఉచిత కరెంటు,ఫ్రీ సిలిండర్,రేషన్ కార్డులు, సన్నబియ్యం,బోనస్,రైతురుణమాఫీ,విద్య,వైద్యం,వంటి ఎన్నో పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసుందనీ అన్నారు. ఇంకా రాబోయే సంవత్సరంలోపు అన్నీ పథకాలను ప్రభుత్వం అమలు చేసితీరు తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు బోయేజ్, కృష్ణారెడ్డి,తాసిల్దార్ వెంకటేశ్వర్లు, బీచుపల్లి యాదవ్, మేస్త్రి శ్రీను,వేముల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే

# అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(నమస్తే ఉదయం): పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కొడకండ్ల మండలానికి చెందిన 22 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే దిశగా సీఎం రేవంత్ రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహరహితులకు ఇళ్లు నిర్మించే అవకాశం కల్పించబడుతోందని వివరించారు.ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, మరిన్ని అర్హులైన పేద కుటుంబాలను కూడా త్వరలోనే ఈ పథకంలో చేర్చే ప్రయత్నం జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు స్వంత ఇల్లు కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జి.వై.గిరి పాట జీవన భాష్యం

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(నమస్తే ఉదయం): జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ప్రజాకవి దివంగత జి.వై.గిరి పాట జీవన భాష్యం అని జనగామ తెలుగు సాహిత్య పీఠం, అధ్యక్షుడు పానుగంటి రామమూర్తి అన్నారు.బుధవారం జి.వై.గిరి సృజించిన ఆడకూలి అవస్థపై రాసిన పాటపై సమీక్ష చేశారు. ఈ సమీక్ష సారాంశం ఇలా ఉంది. అక్షరమే ఆయుధంగా ప్రజా పక్షాన నిలబడి తన కలంతో గళంతో పోరాటం చేసిన ప్రజాకవి జి.వై.గిరి.జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలో సామాన్య విశ్వబ్రాహ్మణ కుటుంబంలో 1937లో జన్మించిన ఈయన ప్రజానాట్యమండలి కళాకారుడిగా, కవిగా, గాయకుడిగా నటుడిగా బహుముఖ ప్రజ్ఞ చాటుకున్న ప్రతిభాశాలి. సినీ గీత రచయిత గానూ సందేశాత్మక గీతాలను రచించి తన ప్రత్యేకతను చాటుకున్న అభ్యుదయ వాది. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో నిరక్షరాస్యత, పేదరికం, భూస్వాముల ఆగడాలు, మూఢ నమ్మకాలు బాల్యవివాహాలు, మద్యపానం మొదలైన అనేక సమస్యలు విలయతాండవం చేస్తుండేవి. కవిగా, గాయకుడిగా, కళా రంగంలోకి అడిగిడిన గిరి సంప్రదాయ సాహిత్యం వైపు వెళ్లకుండా ప్రజా సమస్యలపై కవిత



జి.వై.గిరి



పానుగంటి రామమూర్తి

వస్తువులుగా సాధారణ జానపద బాణీలను గేయ రూపాలుగా, రూపకాలుగా మలచిన ప్రజాకవిగా తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచి శాశ్వత కీర్తి సంపాదించుకున్నారు. ఇంతటి మహనీయులైన గిరి నిరాడంబరమైన సామాన్యంగా జీవించిన వినయశీలి, నిగర్వి. జనగామ ప్రాంతంలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ శిష్యకోటిని తీర్చిదిద్దిన కళామూర్తి. వీరి కుమారుడు జి. కృష్ణ తోపాటు అగణిత శిష్య బృందాలు నేడు గొప్ప కళాకారులుగా, రచయితలుగా రాణిస్తున్నారు.జి.వై.గిరితో ఉన్న అనుబంధాన్ని ఇలా వివరించారు.నేను ఎం.ఎ చదివే రోజుల్లో వీరిని కలిసి ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసే అవకాశం కలిగింది. అప్పటికి వారి ప్రదర్శనలు అనేకం ప్రేక్షకునిగా తిలకించినప్పటికీ వారితో ముఖాముఖి అనంతరం ఆ మహామూర్తి సాంస్కృతిక రూపాన్ని చూసి నేను సంభ్రమాశ్చర్యాలకులోనైనాను. అప్పుడే "జి.వై.గిరి సాహిత్యం" పైన పరిశోధన చేయాలనుకున్నాను దాన్ని గూర్చిన ప్రణాళిక కూడా వారు సూచించారు. కొన్ని కారణాలు చేత అదృష్టం నాకు లభించలేదు. ఆయన సూచించిన సాహిత్య మార్గం మాత్రం నా సారస్వత యాత్రకు నేటికీ మార్గదర్శనం చేస్తూనే ఉన్నది. పాటల బాటసారిగాజి.వై.గిరి రాసిన ప్రతి పాటలో ప్రజల జీవన భాష్యం వినిపిస్తుంది. సామాజిక రుగ్మతలు ప్రతిబింబిస్తయి, విభిన్నములు, వైవిధ్యములైన గీతాలు, భాషల్లోనూ భావంలోనూ, బాణీలోనూ, సరళంగా, సుందరంగా స్పష్టంగా శ్రోతల,ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే శైలిని కలిగి ఉండడం విశేషం. మచ్చుకు ఇక్కడ ఒక పల్లెటూరి పేద ఇల్లాలు కూలి బతుకు ఎంత భారమైందో ఆ తల్లి పేదరికం ఎంతటి కరుణరసార్ద్రమైనదో ఒక పాటలో పరిశీలిద్దాం. పాట శీర్షిక : ఆడ కూలి వ్యవస్థ పల్లవి:

అక్క ఈ సంసారం .. ఎట్లా చేద్దునే నేను
రెక్కలు ముక్కలైన డొక్క యెండుటేనమ్మా....

సమాజంలోని అట్టడుగున ఉన్న పేదల కష్టాలను ఎత్తిచూపేందుకు పాటను ఆయుధంగా చేసుకున్న సాయుధుడు కనుక మన కవి మొదట మొదటనే "లేమి" సంసార స్థితిగతిని మన కళ్ల ఎదుట సాక్షాత్కరింపజేశాడు. రెక్కలు ముక్కలు చేసుకున్న ఆకలి తీరని స్థితిని డొక్క యెండుటే అని వ్యాఖ్యానించి సమాజ స్థితిని అవలోకింపజేశారు. నీళ్లు తెచ్చి పొయ్యి మీద అలకడం, తిండి ఉడక బెట్టడం, ఇల్లుళ్ళు తిరిగి బియ్యం బదలు తేవడం, పొగకు కండ్లు మండటం వంటి సహజ సన్నివేశాలను అర్థంగా సమకాలీన సమాజ దురవస్థను చెప్పాడు స్వాతంత్ర్యం వచ్చి అర్ధ శతాబ్ది కావస్తున్న పేదవారి కష్టాలను తీర్చలేని పాలకుల నిస్సహాయతను పరోక్షంగా ఎండగట్టడం గిరి సామాజిక దృష్టి కోణాన్ని ఆయన పరిణిత రచనా కౌశల్యాన్ని దర్శింప చేస్తుంది. రోగంతో బాధపడుతున్న కన్నకూతురును ఒంటరిగా వదిలి పనికి పోయి వచ్చేసరికి వండిన అన్నం కుక్క తిని పోవడం అనేది పైకి కనిపించే దృశ్యం హృదయవిదారకంగా కవి పాలక పక్షాల దోపిడి వర్గాలను పేదవారి సంపదంతా చేరుతుందని ప్రతికాత్మకంగా చెప్పడం కవి ప్రతిభ. ఇట్లా సామాన్య గేయాలు అసామాన్య రచనా పాటవాన్ని ప్రదర్శించి కీర్తి కాంతులను నింపి అమరుడైన జి.వై.గిరి కవిత్వం మనిషి జీవన భాష్యం అనడంలో అతిశయోక్తి కాదని రామమూర్తి అన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజిని

కొత్తకోట, నవంబర్ 12 (నమస్తే ఉదయం )నవంబర్ 14 రోజు నిర్వహించుకునే జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ పాఠశాల మరియు కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, డ్రగ్ అబ్యూస్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా చైల్డ్ రైట్స్, సేవ్ గర్ల్ చైల్డ్ మరియు పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలపై ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. మరియు ఉచిత న్యాయ సలహాల కొరకు %చీూూూూ% 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియ జేశారు. కార్యక్రమాలలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీదేవి, రఘు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రమదేవి మాక్స్‌లో నిధుల దుర్వినియోగంపై చీటింగ్ కేసు నమోదు

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13 (నమస్తే ఉదయం) : జిల్లా కేంద్రంలోని రుద్రమదేవి మహిళ మాక్స్ లిమిటెడ్ లో జరిగినటు వంటి నిధుల దుర్వినియోగం మీద జనగామ జిల్లా కోపరేటివ్ ఆఫీసర్, డిస్టిక్ రిజిస్టార్ ఆఫ్ మాక్స్ ఆఫీసర్ కె.కోదండ రాములు ఇచ్చిన పిటిషన్ పై సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ప్రెసిడెంట్, సెక్రటరీ, ఉద్యోగులు, డైరెక్టర్ల మీద నిధుల దుర్వినియోగం, చీటింగ్ కేసు నమోదు చేసినట్లు జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం ఈ వ్యవహారంలో సుమారు 7కోట్ల 09లక్షల 87వేల 608 రూపాయల వరకు నిధుల దుర్వినియోగం జరిగినట్లు కోదండ రాములు ఇచ్చిన పిటిషన్ పేర్కొన్నట్లు, ఈ వ్యవహారంలో మొత్తం 22 మంది మీద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



అంగన్వాడి కేంద్రం నిర్వహణ పై అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సంతోష్

# ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

### జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(నమస్తే ఉదయం)విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. బుధవారం ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి డిజిటల్ స్క్రీన్ల ద్వారా బోధించే పాఠ్యాంశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యు డైస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, పాఠశాల నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు పెట్టాలన్నారు.పాఠశాల తరగతి గదిలోనే అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తుండడంతో



బొంకూర్ ప్రభుత్వ పాఠశాలలో మొక్క నాటుతున్న కలెక్టర్ సంతోష్

త్వరలోనే కేంద్రానికి పక్కాభవనం నిర్మించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. పాఠశాలలో గ్రంథాలయ, సమాచార, క్రమశిక్షణ, ఆరోగ్య, ఫుడ్ కమిటీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నెలలోగా ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి కలెక్టర్ మొక్క నాటారు.ఈ పర్యటనలో విద్యాశాఖ ఏపిఓ శ్రీనివాసులు, పాఠశాల జిహెచ్ఎం మద్దిలేటి, పంచాయతీ సెక్రటరీ రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి

### అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి, నవంబర్ 12 (నమస్తే ఉదయం) అయ్యప్ప స్వామి చల్లని చూపులు శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలపై ఉండాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ లో కూకట్ పల్లి జోన్ ఆంధ్రప్రభ దినపత్రిక ఇంచార్జ్ రాహుల్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్, అయ్యప్ప స్వాములు, భక్తులతో కలిసి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఘనంగా జరిగిన కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (నమస్తే ఉదయం): జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో, బచన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యుల మధ్యలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,వివిధ మండలాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జలాశయాల గణన సమగ్రంగా చేపట్టాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(నమస్తే ఉదయం)7వ చిన్న నీటి వనరుల గణన , 2వ జలాశయాల గణన 2023-24 గణన అమలుకు సంబంధించిన జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం బుధవారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీనివాస్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం కోంగరకలాన్ లోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చాంబర్ లో నిర్వహించడం జరిగింది. ఈ గణన వ్యవసాయ సంవత్సరం 2023-24 ప్రామాణికంగా తీసుకోని చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళిక అధికారి, సంబంధిత విభాగాధికారులు, జిల్లా రెవిన్యూ అధికారి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్యుత్, డిస్ట్రిక్ట్ రురల్ డెవలప్మెంట్, డిస్ట్రిక్ట్ పందాయత్, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ...చిన్న నీటి వనరుల గణన (చెరువులు, కుంటలు, చెక్ డమ్స్, ఫార్మ్ పాండ్స్ మొదలైనవి) , జలాశయాల గణన (చెరువులు, కుంటలు, చెక్ డమ్స్, ఫార్మ్ పాండ్స్, ఇతర సామజిక అవసరాలకు వాడే నీటి నిలువలు) ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం కలిగిన గణనలు అని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ గణనకు తహసీల్దార్లు మండల ఛార్జ్ ఆఫీసుర్లుగా వున్నారు. సంబందిత జిల్లా అధికారులు తమ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి గణన పనులను సమయానికి పూర్తిచేయాలని, పీల్డ్ సిబ్బంది సమన్వయంతో పని చేసి ఈ గణనను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించడం జరిగింది.జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సర్వే ప్రక్రియ, డేటా సేకరణ, యాప్ ద్వారా సమాచార నమోదు వంటి అంశాలపై వివరించారు. అన్ని విభాగాలు పరస్పర సహకారం తో సమగ్రంగా ఈ లెక్కలను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో వివిధ విభాగాల అధికారులు ప్రస్తుత పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార మార్గాలను చర్చించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, సిపిఓ సౌమ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉష, డి ఆర్ డి ఎ పి డి శ్రీలత, డిపిఓ సురేష్ మోహన్, గ్రౌండ్ వాటర్ అధికారి మాధవరావ్, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోఫా పరిశ్రమలో అగ్ని ప్రమాదం..

### అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకుంటాం..

రాజేంద్రనగర్,నవంబర్12(నమస్తే ఉదయం)సోఫా పరిశ్రమలో అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా దగ్ధమైంది.సుమారు రూ.2లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లింది.అత్తాపూర్ డివిజన్ సులేమాన్ నగర్ లో గత కొంతకాలంగా మహమ్మద్ జానీ 48 పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే 244పిల్లర్ నెంబర్ ఖాజా హోటల్ వెనుకల ఎలాంటి అనుమతులు లేకుండా సోఫాలు తయారుచేస్తున్నాడు.బుధవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో వెల్డింగ్ పనులు చేస్తుండగా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చేలరేగాయి.గోదాంలో పాత కట్టెలు ఉండటంతో నిమిషాల్లోనే మంటలు పెద్ద ఎత్తున అంటుకున్నాయి. గోదాంలో జరిగిన అగ్ని ప్రమాద విషయాన్ని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు,ఫైర్ స్టేషన్ ఆఫీసర్ చంద్రనాయక్,లకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ రెండు ఫైర్ ఇంజన్ల సాయంతో సంఘటన స్థలానికి వెళ్లి ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు. సంఘటన స్థలంలో కార్మికులు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సోఫాల తయారీ పరిశ్రమ పూర్తిగా కాలిపోయింది. సుమారు రెండు లక్షల వరకు నష్టం జరిగి ఉండవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ఫైర్ ఎస్సై చంద్రనాయక్ మాట్లాడుతూ...సోఫా తయారీ పరిశ్రమకు ఎలాంటి అనుమతులు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు.అగ్ని ప్రమాద నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదని చెప్పారు. అనుమతులు లేకుండా పరిశ్రమల నిర్వహిస్తున్న యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# ప్రారంభమైన వయోవృద్ధుల వారోత్సవాలు..

రంగారెడ్డి,నవంబర్12(నమస్తే ఉదయం)అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు.అందులో భాగంగా దివ్యాంగుల,వయోవృద్ధుల,వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో 2025 నవంబర్ 12 నుంచి19 వరకు అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వయోవృద్ధుల ప్రపంచ కార్యాచరణను నడిపించే మార్గదర్శకులు-మనం,ఆకాంక్షలు,మన శ్రేయస్సు,మన హక్కులు అనే నినాదంతో జిల్లాలోని అన్ని శాఖలు సమిష్టిగా అవగాహన కార్యక్రమాలు ప్రచారాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండల స్థాయిలో వయోవృద్ధుల హక్కులు,సంక్షేమం,ఆరోగ్యంపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో దశల వారిగా రోడ్ల అభివృద్ధి

బుద్వేల్, నవంబరు 12 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని రోడ్లను దశల వారిగా అభివృద్ధి చేస్తామని సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం ఈఈ, గ్రేటర్ దక్షిణ మండలం ఇంజనీరింగ్ విభాగం ఇంచార్జి ఎస్ఈ డి నరేందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ, రాజేంద్రనగర్ సర్కిల్ కు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సహకారంతో రూ.10 కోట్లు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సహకారంతో రూ.12 కోట్లు మంజూరైనాయన్నారు. ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సహకారంతో మంజూరైన రూ. 10 కోట్ల నుంచి రూ.2.71 కోట్లతో చేపట్టనున్న 12 పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఆ పనులు త్వరలోనే ప్రారం భమౌతాయన్నారు. మిగతా పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి వాటిని కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. శాస్త్రీపురం, సులేమాన్ నగర్ డివిజన్లలో రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. బుద్వేల్, హైదర్‌రీడ, కాటేదాన్, ఆరాంఘర్ చౌరస్తా ప్రాం తాలలో రోడ్లు, జంక్షన్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.



డి నరేందర్ గౌడ్



ఫర్నిచర్ గోదాములో అగ్ని ప్రమాదం

# విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా ఫర్నిచర్ గోదాములో మంటలు

బుద్వేల్, నవంబరు 12 (నమస్తే ఉదయం) :సులేమాన్ నగర్ డైమండ్ సిటీ లో గల ఫర్నిచర్ గోదాములో బుధవారం మంటలు చెలరేగాయి. విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా ఈ అగ్రి ప్రమాదం జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. అగ్రి ప్రమాద సంఘటన గురించి తెలుసుకున్న రాజేంద్రనగర్ అగ్ని మాపక శాఖ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. బాదితుడు మహ్మాద్ జానీ ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసు న్నారు.



శిక్షణకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులు

## మేనేజ్‌లో అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

బుద్వేల్, నవంబరు 12 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వాహణ సంస్థ ( మేనేజ్) లో రెండు వారాల పాటు ఇండియన్ టెక్నీకల్ అండ్ ఎకనామికల్ ఓ ఆపరేషన్ వారి సహకారంతో జరుగనున్న అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారం భమైంది. ఈ శిక్షణ కార్యక్రమం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహిసు బిన్నారు. 16 దేశాలకు చెందిన మారిషస్, బెలీజ్, ఘానా, ఈజిప్ట్, క్యూబా, టాంజానియా, అల్జీరియా, శ్రీలంక, దక్షిణ సుడాన్, నైజీరియా, జోర్డాన్, టర్కీ లైబీరియా, జింబాబ్వే, జాంబియా, నేపాల్ దేశాలకు చెందిన 27 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హనుమాన్ సాగర్ సింగ్ మాట్లాడుతూ, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో వాడుకోవడం ద్వారా అధిక లాభాలు ఉంటాయన్నారు. వ్యవసాయం లో కృతిమ మీద ను ఉపయోగించుకుని లాభాలు సాదించాలన్నారు. గోదామ్ సెన్స్ అనే చినూత్న యాప్ ను గురించి ఆయన మాట్లాడారు. ఉల్లిపాయలు పాదుకాకుండ జాగ్రతలు తీసుకునే విదంగా చూస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాల నిపుణులు డాక్టర్ ఎం.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



శివరాంపల్లిలోని బాలుర ప్రభుత్వ వసతి గృహాన్ని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

# శివరాంపల్లి బాలుర వసతి గృహాన్ని ఖాళీ చేస్తే సహించేది లేదు

రాజేంద్రనగర్, నవంబర్ 11(నమస్తే ఉదయం) విద్యా సంవత్సరమధ్యలో శివరాంపల్లి ప్రభుత్వ బి సి బాలుర వసతి గృహాన్ని ఖాళీ చేయించే ప్రయత్నాన్ని నిలిపివేయాలని హాస్టల్‌లో తక్షణ మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శివరాంపల్లిలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధీనంలోని తెలంగాణ ప్రభుత్వ బి సి బాలుర వసతి గృహాన్ని విద్యా సంవత్సరమధ్యలోనే, విద్యార్థులు , తల్లిదండ్రులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఖాళీ చేయించే ప్రయత్నం జరిగింది. ఈ చర్యను అసెంబ్లీ కన్వీనర్ కే. మల్లేశ్ యాదవ్, రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా కార్యదర్శి హరికిషన్ జీ, రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సదాల ఎస్. రాజశేఖర్ రెడ్డి విజయ్ యాదవ్ , స్థానిక నాయకులు అడ్డుకున్నారు. ప్రభుత్వం కొత్త హాస్టళ్లు ప్రారంభించడానికి ఎన్నికైందే తప్ప, ఇప్పటికే ఉన్న బి సి హాస్టళ్లను మూసివేయడానికి కాదు. పేద,వెనుకబడిన తరగతుల విద్యార్థుల భవిష్యత్తుతో ఇలా ఆడుకోవడం తీవ్రంగా ఖండనీయమని నాయకులు పేర్కొన్నారు. వసతి గృహాన్ని ఖాళీ చేయించే ఈ అన్యాయ చర్యను వెంటనే నిలిపివేయాలని, అలాగే హాస్టల్‌లో అవసరమైన మరమ్మతులు మరియు సదుపాయాల అభివృద్ధి తక్షణమే చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. అలాగే, శివరాంపల్లి పాఠశాల రంగారెడ్డి జిల్లాలో అత్యుత్తమ పాఠశాలల్లో ఒకటి. సమీపంలోని వసతి గృహం విద్యార్థులను తరలించడం వల్ల పేద విద్యార్థులు ఈ మంచి పాఠశాలలో చదివే విలువైన అవకాశాన్ని కోల్పోతారు.



# నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్, నవంబరు 12 (నమస్తే ఉదయం) : పహడీ 11 కేవీ ఫీడర్ పరిధిలో ఈ నెల 13న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, సులేమాన్ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పహడీ, సులేమాన్ నగర్ హబీబీయా కబరస్తాన్, నానా మజీద్, డైమండ్ సిటీ, సులేమాన్నగర్, బాబా దర్గా, మహమూద్ బాబా దర్గా ప్రాంతాలలో కరెంటు ఉండదన్నారు.

## నేటి నుంచి ఈ నెల 21 వరకు వ్యవసాయ అనుబంధ కోర్సులలో సీట్ల భర్తీకి కౌన్సిలింగ్

బుద్వేల్, నవంబరు 12 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో మిగిలిన 500 సీట్లకు 13వ తేదీ నుంచి తుది కౌన్సిలింగ్ నిర్వహిం చనున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 నుంచి 21వ తేదీ వరకు వివిధ దశలలో ఈ కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. ఈ నెల 13న వ్యవసాయ వర్సిటీ, వెస్టర్న్ సిడ్నీ వర్సిటీ అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాలకు వాక్ ఇన్ కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. 17వ తేదీన జరిగే కౌన్సిలింగ్ కు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరౌతారన్నారు. హుజుర్ నగర్ కళాశాలలో ప్రవేశం పొందే తొలి విద్యార్థికి ఆయన ప్రవేశ పత్రాన్ని అందజేస్తారన్నారు. పూర్తి వివరాలకు www.pjtau.edu.inలో చూడవచ్చన్నారు.

# పలుచోట్ల మంచినీటి సరఫరాకు అంతరాయం

ఖైరతాబాద్, నవంబర్ 12(నమస్తే ఉదయం) జలమండలి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నీటి సరఫరా లో వివిధ మరమ్మత్తుల నిమిత్తం నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు.కోదండాపూర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో విద్యుత్ అంతరాయం కారణంగా, కృష్ణా ఫేజ్%-××% 2375 మిమీ డయా గల పంపింగ్ మెయిన్ పైప్‌లైన్ కు భారీ లీకేజీ ఏర్పడింది. జలమండలి అధికారులు అత్యవసరంగా మరమ్మతు పనులు చేపడుతున్నారు. దీనివల్ల కృష్ణా ఫేజ్%-××% నుండి హైదరాబాద్ కు సరఫరా నీటి సరఫరాపై ప్రభావం ఏర్పడుతుంది.

**అంతరాయాలు ఏర్పడే ప్రాంతాలు:**

డివిజన్ 11,19 పరిధిలోని వనస్థలిపురం, ఆటోనగర్
డివిజన్ 10 పరిధిలోని వైశాలీనగర్, నాగోల్.
డివిజన్ 18, 20 డివిజన్ ల పరిధిలోని బడంగ్‌పేట్, లెనిన్ నగర్, ఏ.ఆర్.సి.ఐ.
బాలాపూర్ రిజర్వాయర్, బర్కాస్, మైసారం (డివిజన్ 8)
ఎల్లుగుట్ట రిజర్వాయర్ (డివిజన్ 14):
డివిజన్ 7 పరిధిలోని తార్నాక, బౌద్ధనగర్, లాలాపేట్, మారేడ్ పల్లి, ప్రకాశ్‌నగర్, పాటిగడ్డ, మేకలమండి, మహేంద్ర హిల్స్ రిజర్వాయర్లు
డివిజన్ 5 పరిధిలోని మేకలమండి రిజర్వాయర్
ట్రాన్స్మిషన్ డివిజన్.3 పరిధిలోని ఎం.ఇ.ఎస్., రైల్వేలు, కాంటోన్మెంట్ ప్రాంతాలు
డివిజన్ 9 పరిధిలోని హష్మత్ పేట్, బాలానగర్ లలో నీటి సరఫరా అంతరాయం ఉంటుందన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం కలగనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు కోరారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733